ANDHRA BHOOMI Phones: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

సత్యమేవ జయతే * * Regd. A-389

దుస్తులలో ఆకర్షణలు
* చెరిలీన్ షర్టులు, చెరిలీన్ ప్యాంట్లు
* డ్రాప్సరీ * పిల్లల దుస్తులు తదితరమైన దుస్తులకు
Ashok DRESSES
సుల్తాన్ బజార్, హైదరాబాద్-1, ఫోన్ నెం: 43077

రీగల్ వైన్ అండ్ జనరల్ స్టోర్స్
(వైన్ మర్చంట్లు)
అన్ని రకాల చిల్డ్ బీర్లు, దేశీయ తయారీ విదేశీ మద్యం పానీయాలు. సరసమైన ధరలపై లభించును.
జాంబాగ్ రోడ్, మొజంజాహి మార్కెట్ క్రాసింగ్
హైదరాబాద్ ఫోన్ : 45471

111544

సంపుటి 6: సంచిక 345 ★ సికిందరాబాద్ 20-9-1966 మంగళవారం ★ 4 పేజీలు: 8 పైసలు

రోటక్‌లో కర్ఫ్యూ విధింపు

దుశ్శాసనులు

మాస్కో, సెప్టెంబర్ 19 (ఏ పి) చైనా లో షాన్సీరాష్ట్రంలో రెడ్ గార్డ్ విద్యార్థులు కామ్రేడ్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిని బందించి "రాజద్రోహి" అని నిందిస్తూ వీధులవెంట ఊరేగించి వెళ్ళారని టాస్ వార్తాసంస్థ విలేకరి పెకింగ్ నుండి పంపిన వార్త ద్వారా తెలుస్తున్నది.

రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కేంద్రకమిటీని పూర్తిగా పునర్నిర్మించాలని ఈ రెడ్ గార్డులు కోరారని టాస్ విలేకరి తెలియజేసారు.

జకార్తాలో అజ్ఞాత కమ్యూనిస్టుల అరెస్టు

వందలాది ఆయుధాల స్వాధీనం

జకార్తా సెప్టెంబర్ 19 రాయిటర్

జకార్తాలో అజ్ఞాతజీవనం చేస్తున్న కమ్యూనిస్టులనే అనుమానంపై అనేకమందిని అరెస్టుచేసి వందలాది ఆయుధాలను స్వాధీనపరచుకున్నారు.

జకార్తా సైనిక దళాధిపతి బ్రిగేడియర్ జనరల్ సుహార్తో వేడే వివరాలను వెల్లడించారు.

గత సంవత్సరం అక్టోబర్ లో జరిగిన తిరుగుబాటు వార్షికోత్సవం నేటి అక్టోబర్ లో జరిగే ప్రమాదం ఉన్నందున జకార్తా ప్రజలు కమ్యూనిస్టు వ్యతిరేకతాన్ని గుర్తుచుకుని వ్యవహరించాలని ఆయన హెచ్చరించారు.

పోలీసు కాల్పులలో ఒకరి మరణం

ముందు భద్రతా చర్యగా ఢిల్లీలో కూడా నిషేధాజ్ఞల అమలు

రోటక్, సెప్టెంబర్ 19 (యు ఎన్ ఐ)

రోటక్ పట్టణంలో నేటి ఉదయం పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా రాత్రిపూట కర్ఫ్యూ అమలు పరచారు.

అసెంబ్లీ సభ్యుడు శ్రీ మంగళ్ సైనీను అరెస్టు చేయడంపట్ల జరిపిన వారి పై పోలీసులు నేటి ఉదయం ఇక్కడ కాల్పులు జరిపారు.

ఆ ప్రదర్శనలో 1500 మంది పాల్గొన్నారు.

ప్రదర్శకులు అంతకుముందు రాళ్ళు రువ్వారని ఆ సంఘటనలో ఒకరు మరణించారని పోలీసులు చెప్పారు.

ప్రదర్శకులను చెదరగొట్టడానికి కాల్పులు జరిపినట్లుకూడా పోలీసులు తెలిపారు. పోలీసులకూ, ప్రదర్శకులకూ మధ్య జరిగిన సంఘర్షణలో 40 మంది గాయపడ్డారు.

144వ సెక్షన్ కింద జారీచేసిన నిషేధాజ్ఞలను దిక్కరించి ప్రదర్శకులు అంతకుముందు ఊరేగింపు జరిపారు. ప్రదర్శకులు రాళ్ళు రువ్వడంవల్ల 16 మంది గాయపడినట్టు పోలీసులు చెప్పారు. కాల్పులాయువు ఉపయోగించిన లాఠీచార్జి చేసినా ఉపయోగం లేకపోయినదనీ, అప్పుడే పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చిన దని పోలీసులు వివరించారు.

ఒక రూ ఇండం గురించి రెండు మత సంస్థల మధ్య ఉత్పన్నమైన వివాదం చివరకు ఈ సంఘటనలకు దారి తీసినట్టు యు. ఎన్. ఐ విలేకరి వ్రాస్తున్నారు.

ఆ సంఘటనకు కార్యకర్తలలో శ్రీ మంగళ్ సైనీను అరెస్టు చేయడం వల్ల ప్రజలు ఆగ్రహం చెందారని ఆ సంఘ కార్యకర్తలు చెప్పారు.

పోలీసులు ఆరు రౌండ్లు కాల్పులు జరిపారని ఆ కాల్పులలో కనీసం ఒక రైనా మరణించి ఉంటారని యు. ఎన్. ఐ. విలేకరి పేర్కొన్నారు.

అనధికార వర్గాల ప్రకారం పోలీసులు గంటపేపు లాఠీలు ప్రయోగించారని ఈ లాఠీచార్జిలో 200 మంది గాయపడ్డారని తెలుస్తున్నది.

కాల్పు పట్టుడు శ్రీ ముక్తాక్షి సింగ్ ఒక ప్రకటన చేస్తూ పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని కోరారు.

ఢిల్లీలో నిషేధాజ్ఞలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 (పి.టి.ఐ)

రోటక్‌లో అల్లర్లదృష్ట్యా ఢిల్లీలో, జిల్లా మేజిస్ట్రేట్ నేటిరాత్రి నుండి 144 సెక్షను అమలు పరచారు.

ఈ ఉత్తర్వు కాలుగురోజులు అమలులో ఉంటుంది.

రొడీషియాకు ఇద్దరు బ్రిటిష్ మంత్రుల పయనం

లండన్, సెప్టెంబర్ 19 (రాయిటర్)

రొడీషియాలోని అల్పసంఖ్యాకులైన శ్వేత జాతి ప్రభుత్వంలో చర్చల ద్వారా పరిష్కారానికై బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ నేడు ప్రతిపాదనలను గూర్చి సమగ్ర ప్రభుత్వానికి తెలియచేయడానికై ఇద్దరు బ్రిటిష్ మంత్రులు నిన్న రొడీషియాకు బయలు దేరి వెళ్ళారు.

ఈ పర్యటనవల్ల స్మిత్ ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించినట్లు కాదని ఇది ప్రభుత్వస్థాయిలో జరిగే చర్చలు కాదని స్పష్టీకరించారు.

కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి హెర్బర్ట్ బ్లెచెన్ అటార్నీ జనరల్ సర్ ఎల్విన్ హోక్స్ గత రాత్రి కాలిఫోర్నియా బయలు దేరి వెళ్ళారు.

ధరల పెరుగుదల పట్ల ఆందోళన చెందనవసరం లేదు

కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్ ప్రకటన

మధురై సెప్టెంబర్ 19 (పిటిఐ) గత మూడు సంవత్సరాలలో ధరలు మరింత పెరిగినట్లు కనబడినా ధరలు పెరిగినట్లు కనబడడం మాత్రం కనుచున్నవి ఎవరు పెరిగారు మరింత పేదలైనారని చెప్పడం పొరపాటని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ కామరాజ్ నేడిక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ హఠాత్తుగా వచ్చిన తరువాత పేదవారిపరిస్థితి బాగా మెరుగైనదని అన్నారు.

ధరల పెరుగుదలను గూర్చి ఆందోళన చెందనవసరంలేదని ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరిగినదని శ్రీ కామరాజ్ అన్నారు.

అహార సమస్యను జాతీయ సమస్యగా పరిగణించాలని. ఎక్కువ భూమి ని పెద్దలోకి తీసుకురావడం ద్వారా యీ సమస్యా పరిష్కారానికి కృషి చేయాలని కాంగ్రెస్ అధ్యక్షులు అన్నారు.

అధిక నిల్వలను అరికట్టడంలోను ధాన్యం సేకరణ, పంపిణీ విషయంలోను ప్రభుత్వంతోసహకరించాలని ఆయన విట్టల్ పై చేశారు.

వియత్నామ్ యుద్ధ కారణంగా సమితి బలహీనమయ్యే ప్రమాదం

వార్షిక నివేదికలో కార్యదర్శి థాంట్ హెచ్చరిక

ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 19 (పి.టి.ఐ)

విశ్వశాంతికరంగా తయారైన అంతర్జాతీయ పరిస్థితినిగూర్చి వివరిస్తూ వియత్నామ్ యుద్ధం విస్తరిలి అంతర్జాతీయ సంఘర్షణలు చెలి తత్ఫలితంగా ఐక్యరాజ్యసమితి బలహీనపడగలదని ఉథాంట్ ప్రపంచరాజ్యాలను హెచ్చరించినట్లు పి.టి.ఐ. ప్రత్యేక విలేకరి బ్రామ్మన్నారు.

ఉథాంట్ తన వార్షిక నివేదికలో పై హెచ్చరిక చేశారు. ఆరోగ్యం, నిరాయుధీకరణ, పలనల నిర్మూలన, రోడీషియా, దక్షిణాఫ్రికాలో శ్వేత అధ్యాపకాలారం మొదలైన అనేక సమస్యలగూర్చి ప్రస్తావించి ఆయన తన వైఖరాన్ని ప్రకటించారు.

వియత్నామ్ పరిస్థితిని వివరిస్తూ పరిస్థితి ఐక్యరాజ్యసమితి అదుపులో లేకుండా పోయిందన్నారు. సంబంధిత రాజ్యాలలో పరస్పరావగాహన లోపించడమే గాక పరస్పర అవిశ్వాసం కారణంగా వియత్నామ్ ప్రజలకే గాక యావత్ప్రపంచానికి యుద్ధం కంటకంగా తయారైనదని ఆయన అన్నారు.

గత 25 సంవత్సరాలుగా శాంతి సమతుల్యతలేక యుద్ధాన్నెదుర్కొంటున్న వియత్నామ్ ప్రజలదుస్థితిని చూస్తుంటే హృదయంతరుక్కుపోతున్నదని ఉథాంట్ అన్నారు.

చైనా, ఫ్రాన్సు దేశాలు వాతావరణంలో, అమెరికా రష్యా బ్రిటన్లు భూగర్భంలో అణ్వస్త్రపరీక్షలు సాగించడంపట్ల ఆయన తన తీవ్ర ఆందోళన వ్యక్తపరస్తూ అణ్వస్త్రవ్యాప్తి పరిక్షణ దానికి తక్షణం సమగ్రమైన ఒడంబడిక కుదుర్చుకోవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

ఉథాంట్ తన వార్షిక నివేదికలో పై హెచ్చరిక చేశారు. ఆరోగ్యం, నిరాయుధీకరణ, పలనల నిర్మూలన, రోడీషియా, దక్షిణాఫ్రికాలో శ్వేత అధ్యాపకారం మొదలైన అనేక సమస్యలగూర్చి ప్రస్తావించి ఆయన తన వైఖరాన్ని ప్రకటించారు.

వియత్నామ్ పరిస్థితిని వివరిస్తూ పరిస్థితి ఐక్యరాజ్యసమితి అదుపులో లేకుండా పోయిందన్నారు. సంబంధిత రాజ్యాలలో పరస్పరావగాహన లోపించడమే గాక పరస్పర అవిశ్వాసం కారణంగా వియత్నామ్ ప్రజలకే గాక యావత్ప్రపంచానికి యుద్ధం కంటకంగా తయారైనదని ఆయన అన్నారు.

గత 25 సంవత్సరాలుగా శాంతి సమతుల్యతలేక యుద్ధాన్నెదుర్కొంటున్న వియత్నామ్ ప్రజలదుస్థితిని చూస్తుంటే

తాత్కాలికంగా పదవీ బాధ్యతల నిర్వహణకు ఉథాంట్ సంసిద్ధత

ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 19 (పత్రిక జనరల్ అసెంబ్లీ సమావేశం ముగిసే వరకు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి పదవిలో ఉండటానికి సిద్ధమేనని ఉథాంట్ నేడు వ్రతిపాదించారు. అయితే మళ్లీ సమితి ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేయరాదన్న నిర్ణయంలోమాత్రం మార్పులేదన్నారు.

శృంగేరి మఠాధిపతిపై దొంగనోట్లచెలామణీ కేసు

బెంగుళూర్, సెప్టెంబర్ 19

దొంగనోట్లను చెలామణీ చేశారని ఖడీ శృంగేరి మఠాధిపతిపై జగద్గురు పచ్చిశాస్త్రిపందస్వామిపై నగర మేజిస్ట్రేట్ కోర్టులో కేసుపెట్టారు. కేసువిచారణకు హాజరుకావలసిన అవసరం లేకుండా తమకు మినహాయింపు నివ్వాలన్న స్వామీజీ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. ఎప్పుడు పిలిస్తే అప్పుడు హాజరు కావాలని మేజిస్ట్రేట్ చంద్రశేఖరహెగ్డే ఆదేశించారు. స్వామీజీతోపాటు మరి ఐదుగురిపై కేసు పెట్టారు.

వరంగల్ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులు క్లాసులకు గైర్‌హాజర్

వరంగల్, సెప్టెంబర్ 19 (పి.టి.ఐ)

విద్యార్థుల ఆందోళనవల్ల వారం రోజులుగా మూసివేయబడిన వరంగల్ ప్రాంతీయ ఇంజనీరింగ్ కాలేజీని నేడు తెరచినప్పటికీ విద్యార్థులు మాత్రం తరగతులకు హాజరుకాలేదు.

కాంగ్రెస్ మానిఫెస్టోపై పార్లమెంటరీ పార్టీలో నిశిత విమర్శలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 (పి. టి. ఐ) — కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను నేటి ఉదయం ఇక్కడ జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో నిశితంగా మర్శించారు.

పార్టీ కార్యదర్శి శ్రీ రఘుబాదగ్ ఏర్పాటుచేసిన యీ సమావేశానికి న్యూఢిల్లీలోనే నివసిస్తున్న 40 మంది కార్యులు హాజరైనారు.

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ అధ్యక్షత వహించారు. ఎన్నికల ప్రణాళిక స్పష్టంగాలేదని కేంద్ర ఎత్తిచూపుతున్న ప్రధాన సమస్యకు సమాధానాలను పొందుపరచలేదనీ మా ప్రణాళిక ప్రజలను ఆకర్షించలేదని విమర్శించినట్లు తెలుస్తున్నది.

ప్రజలకు హామీలు చేయటం, వాటి ఎన్నికల ప్రణాళికలోని అంశాలను అనుసరించాలంటేనడంపట్ల శ్రీమతి విజయలక్ష్మి పండిట్ విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వని పక్షంలో యీ ఎన్నికల ప్రణాళిక పార్టీ మరణ శాసనం అగగలదని శ్రీమహావీర్ త్యాగి హెచ్చరించారు.

ఎన్నికల ప్రణాళిక ముసాయిదాలో పోర్ట కొరతకు పరిష్కారాన్ని గూర్చి ప్రస్తావన లేదని కూడా ఆయన అన్నారు.

న్యాయశాఖామంత్రి శ్రీ పాతక్ మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెసు విధానాలను స్పష్టంగా పొందుపరచాలని అన్నారు.

చైనా ఆక్రమించిన భూభాగం విషయంలో పార్టీ వైఖరినిగూర్చి నిర్దిష్టంగా పేర్కొనాలని శ్రీ డి. సి. పాండే అన్నారు.

ఈ ప్రణాళిక యువకులను మేధావులను ఆకర్షించదని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అన్నారు.

సిక్కిమ్ సరిహద్దులో ప్రసారాల్ని సమర్థిస్తూ పెకింగ్ పెడసర వాదం

హాంకాంగ్, సెప్టెంబర్ 19 (రాయిటర్)

చైనా-సిక్కిమ్ సరిహద్దులో చైనా సరిహద్దు రక్షక దళాలు విచ్ఛిన్నకర కార్యక్రమాలు సాగిస్తున్నాయని భారత ప్రభుత్వం చేసిన ఫిర్యాదును పెకింగ్ ప్రభుత్వం "చెత్త" అని తోసివుచ్చింది.

భారత-చైనా ప్రజలమధ్య మైత్రి అభివృద్ధి చెందాలని ప్రసారాలు చేయడం చైనా పార్వభౌమాధికారమని వాతావరణ గల తమ సరిహద్దు రక్షక దళాలు అటి ప్రసారాలు చేయడం పూర్తిగా సంభావ్యమేనని చైనా విదేశాంగ శాఖ సెప్టెంబరు 16న పంపిన లేఖను నవచైనా వార్తాసంస్థ నిన్న ప్రకటించింది. ఈ ప్రసారాలలో భారత-చైనా సరిహద్దు వాస్తవ పరిస్థితిని వివరిస్తున్నట్టు ఈ లేఖ ధ్రువపరచింది. అంతే కాదు ఏ పరాయి దేశమూ కూడా తమ ఈ హక్కులను ప్రశ్నించే వీల్లేదని ఆలేఖలో చైనా ప్రభుత్వం పేర్కొన్నది.

చైనా సరిహద్దు రక్షక దళాల ఈ ప్రసారాలు భారతదేశ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమని భారత ప్రభుత్వం జూలై 28న ఫిర్యాదు చేసింది.

రేయిని పగటిగా మార్చిన ఉల్క

ఫోర్ట్ డెవెన్ ఇండియన్ సెప్టెంబర్ 19

అమెరికా ఈశాన్య ప్రాంతంలో నిన్న రాత్రి ఉల్కాపాతం సంభవించింది. ఆ ఉల్క వాలుగువెలు మైళ్లు ప్రాంతానికి వ్యాపించింది. సూర్యకాంతితో సరిపోగిన ఆ వెలుగు చూసి "ఇది పగలా రాత్రియా" అని ప్రజలు దిగ్భ్రాంతి చెందారు.

ఈ అపూర్వ సంఘటనవల్ల భయభ్రాంతులైన ప్రజానీకం పోలీసు సేవకు వ్యతిరేక కార్యాలయాలకు ఫోనులు చేసి "ఇది ఏమి" అని ప్రశ్నల వర్షం కురిపించారు.

పిట్టెబర్గ్ చదువుకోకలగేటం వెలుగు వేళారు. ఆ ఉల్క నుండి ప్రసరించిన దాని మిచిగాన్ రాష్ట్రంలోని సాని లాక్ ప్రజలు చెప్పారు.

ఆ వెలుగు మొత్తం కొమ్మిది రాష్ట్రాలకు వ్యాపించింది.

ఆ వెలుగునకు మూర్యకాంతిగా భ్రమపడి పోర్ట్ హ్యూరన్ పట్టణంలో విధిదీపాలనుకూడా ఆర్పివేసారు

చికాగోలోని వాతావరణ గమనిక శాస్త్రజ్ఞులు ఆ ఉల్కను 'బొలైడ్'గా అభివర్ణించారు.

ఆ ఉల్క వెలువ ఫలితంగా దాని నుండి విడివడిన శకలాలు అమెరికాలోని రెండు రాష్ట్రాలలో మరియు దాదాపు దక్షిణ ప్రాంతంలో పడ్డాయి. ఇండియానా రాష్ట్రంలోని ఒక వ్యవసాయ క్షేత్రంలో 18 అంగుళాల వ్యాసంగల పరిమాణంలోని పెద్దు శకలాలు పడ్డాయి. అవి పడి పడి చోటుకు పరిగా వందఅడుగుల దూరంలోనే ఆ భూభాగంలో ఉన్నాడు. నిప్పులు కక్కుతున్న రాళ్లని ఇంతవరకే కనిపించినదని ఆ శకలాల సమూహాన్ని ఆయన వర్ణించారు

ఉల్కా పాతంవల్ల మిచిగాన్ రాష్ట్రంలోని సమీప చోట అగ్నిప్రమాదాలు సంభవించినట్టు వార్తలు వచ్చాయి. ఎవరు గాయపడినట్టు మాత్రం వార్తలులేవు.

జనసంఘంతో పొత్తు సాధ్యపడదని హిందూ మహాసభ ప్రకటన

ఇండోర్, సెప్టెంబర్ 19 (పి టి ఐ)

వచ్చే జనరలు ఎన్నికలకుగాను, జనసంఘంతో పొత్తు కుదుర్చుకునే ప్రసక్తి లేదని హిందూమహాసభ కార్యదర్శి శ్రీ బిజీ వారాయణ్ బిజేకర్ నిన్న విలేకరుల గోష్ఠిలో స్పష్టం చేశారు.

సర్దార్ శారదాశ్రమ్ ఆవరణలో మా రెండు పార్టీలకు విరుద్ధమైన అభిప్రాయాలు ఉన్నవని అయన అన్నారు.

ముఖ్యమంత్రితో నేడు నాగిరెడ్డి చర్చలు

నిరాహారదీక్ష విరమించాలనే విజ్ఞప్తికి నిరాకరణ

అనంతపూర్, సెప్టెంబర్ 19 పి. టి. ఐ

అనంతపూర్ జిల్లాలో ముఖ్యంగా కదిరి తాలూకాలో తీవ్రమైన కరువు పరిస్థితి పరిణమించిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చే నిమిత్తం ఈ నెల 16 వ తేదీనుండి నిరాహారదీక్ష జరుపుతున్న అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ టి. జాగిరెడ్డి రేపు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో హైదరాబాద్‌లో చర్చలు జరుపుతారు.

ఈ చర్చలకు ముఖ్యమంత్రి తే అహ్వానించారు.

వెంటనే నిరాహార దీక్ష విరమించాలని ఈ నెల 20వ తేదీన కాని 21వ తేదీన కాని హైదరాబాద్‌లో తమతో సమావేశం కావాలని కోరుతూ ముఖ్యమంత్రి ఆ పనివేళలను పోలీసు సూపరింటెండెంట్ నిన్న సాయంత్రం శ్రీ జాగిరెడ్డికి అందజేశారు. ఈ నెల 20 వ తేదీన ముఖ్యమంత్రితో సమావేశం కావడానికైతే తాను సిద్ధంగానే ఉన్నానని, తాను ప్రారంభించిన నిరవధిక నిరాహార దీక్షనుమాత్రం విరమించవని అతివాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు స్పష్టం చేశారు. రేపు సమావేశం కావడానికి అమీదట ముఖ్యమంత్రి అంగీకరించారు. ఆ సమావేశానికిగాను శ్రీ జాగిరెడ్డి నేడు ఇక్కడ బయలుదేరారు.

ఆయన వెంట అసెంబ్లీ సభ్యుడు శ్రీ వజ్రవేలుతెట వస్తున్నారు.

నాగిరెడ్డికి పంచాయతీ అధ్యక్షుల సమర్థన

ఇదిలా ఉండగా, శ్రీ జాగిరెడ్డి అభ్యర్థనలను అంగీకరించాలనీ, గంజి కేంద్రాలను ఏర్పాటుచేయాలనీ, నిరాహార చర్యలు గైకొనాలనీ కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి కదిరి పంచాయతీ సమితి అధ్యక్షుడూ పదకొండు మంది పంచాయతీ అధ్యక్షులూ అరుగురు సహకార సంఘాధ్యక్షులూ విజ్ఞప్తిచేశారు.

కదిరి ప్రాంతంలో రాగి పంటదెబ్బతిన్నదనీ, వేరుశెనగ పంట పరిస్థితి కూడా బాగుండలేదనీ, చెరువులలో తగినంతగా నీరు లేదనీ, అందువల్ల మగాణి పంట దెబ్బతిన్నదని పేర్కొంటూ శాసన సభ్యులు శ్రీయుతులు వజ్రవేలు చెట్టి, బాలాయణరెడ్డి నిన్న కదిరిలో సంయుక్తంగా ఒక ప్రకటనచేశారు.

కదిరి తాలూకాలో పరిస్థితి మెరుగవుతున్నదనే ముఖ్యమంత్రి ప్రకటనను వారు ఖండించారు ఆకలితో అలమటించి మృతిచెందిన బారి సంఖ్య 60కి పైగా ఉన్నదని కూడా వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాలేజీ అధ్యాపకులకు చెన్నారెడ్డి హామీ

నిజామాబాద్, సెప్టెంబర్ 19

కాలేజీ అధ్యాపకులకు యు.జి.సి. వేతన స్కేళ్ళను రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచడంలో ఆర్థిక మంత్రిగా తాను అడ్డురాలేనని విద్యాశాఖామంత్రి కాకర్ ఎం. చెన్నారెడ్డి కాలేజీ అధ్యాపకులకు హామీ ఇచ్చారు.

నిజామాబాద్ ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేయడానికై ఇటీవల ఇక్కడకు వచ్చిన ఆర్థిక మంత్రితో, ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం తరపున, ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం తరపున వేరువేరు వినతి పత్రాలు సమర్పించారు.

వినతి పత్రానికి సమాధానం చెబుతూ డాక్టర్ చెన్నారెడ్డి యు.జి.సి. వేతన స్కేళ్ళను అమలు జరిపించడానికి తాను కృషి చేయగలనని ఎలా కాలుగవ ప్రణాళికా కాలం తరువాత యీ అదనపు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించవలసి ఉన్నందువల్ల ప్రభుత్వ వైఖరిని గూర్చి తానిప్పుడే ఏమీ చెప్పజాలనని అన్నారు.

ఆర్థిక వ్యత్యాసాల తొలగింపునకు కంట్రోళ్ళు ఆవశ్యకత

వాణిజ్యమంత్రి మనూభాయ్‌షా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 (పి టి ఐ)

పెక్కు కొత్తకంట్రోళ్లు, కాదాకరమైన నిర్బంధాలు ఉన్నప్పటికీ దేశంలో కంట్రోళ్లు విజయవంతమైనవాయని, ఆర్థిక వ్యవస్థలోని అసమానతాస్థాలను సరిదిద్దడానికి కంట్రోళ్లు ప్రయోజనకరంగా పరిణమించాయని కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షా నిన్నటిరోజున పేర్కొనడం జరిగింది.

క్రమేపి అన్నికంట్రోళ్లు తొలగించాలని, ఎగుమతి వాణిజ్య సలహా సంఘంలో ప్రైవేటు రంగానికి కలిగిన ప్రతినిధులు చేసిన సూచనను కేంద్ర వాణిజ్యమంత్రి తిరస్కరిస్తూ కంట్రోళ్లు పూర్తిగా రద్దుచేయడం వల్ల సామాన్యప్రజలు సంఘటితమైన శక్తులు దౌష్ట్యానికి గురియౌతారని చెప్పారు.

ఎగుమతి వాణిజ్య సలహా సంఘం రెండురోజుల సమావేశపు చర్చలను శ్రీ షా ముగిస్తూ కంట్రోళ్లు అమలు పరచే సందర్భంలో ఉన్నమధ్యేమార్గ విధానం (నేరాన్నాళ్లకులను అరికట్టబడియాయని చెప్పారు. తన మంత్రిత్వశాఖకు చెందిన ఎగుమతి అభివృద్ధి కార్యక్రమాలు దిగుమతి కంట్రోళ్ళు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు.

సామాన్యులకు ఎక్కువ సాంఘిక భద్రతాన్ని కలుగజేయడానికే కంట్రోళ్ళు ఉద్దేశించబడినాయనే విషయాన్ని పారిశ్రామిక వేత్తలు, వాణిజ్య ప్రతినిధులు గుర్తించాలని శ్రీ షా చెప్పారు

కేంద్ర వాణిజ్య మంత్రి ప్లానింగు విశిష్టతను సమర్థిస్తూ జాతీయార్థికాభివృద్ధికి దోహదం కలిగించడం మాత్రమేగాక ప్రపంచ ఖ్యాతిని గూడా గాంచినదని తెలిపారు.

రూపాయి విలువ తగ్గించడం కారణంగా ఉత్పన్నమయ్యే విదేశీ వాణిజ్య సమస్యలను పరిష్కరించే కార్యక్రమాలన్నిటిని ప్రభుత్వం పూర్తి చేసిందని వాణిజ్య మంత్రి చెప్పారు.

దిగుమతి చేసుకొనే వస్తువులకు మారుగా ప్రత్యామ్నాయ వస్తువులను అభివృద్ధిచే కార్యక్రమాలు అమలు పరచడంలో సహకరించి రూపాయి విలువ తగ్గించడం విజయవంతంగా రూపొందించాలని పారిశ్రామిక వాణిజ్య ప్రతినిధులకు కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయిషా విజ్ఞప్తి చేశారు

ఎగుమతి మంజూరు విధానంలో పారిశ్రామిక వాణిజ్య సంస్థల ప్రతినిధులు ప్రభుత్వ దృక్పథాన్ని పరిగ్రహించి అవగాహన చేసుకోవడంకు ఆయన వివరం తెలియజేశారు.

గోదావరి బరాజ్‌కు త్వరలో శంకుస్థాపన

రాజమండ్రి, సెప్టెంబర్ 19 (పి.టి.ఐ)

గోదావరి బరాజ్ కు కొద్ది వెలల్లో శంకుస్థాపనజరిగేటట్లు రాష్ట్రప్రభుత్వం శక్తి వంచన లేకుండా ప్రయత్నించగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి మొన్నఇక్కడ తెలియజేశారు.

కాపవ మండలికి తిరిగి ఎన్నికైన శ్రీ రామలింగరాజు, శ్రీ పి. సత్యనారాయణమూర్తిను సన్మానించడానికి ఏర్పాటైన సభలో ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు.

విశాఖపట్టణంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పుతారనే విషయంలో కూడా తన కెట్టి సందేహం లేదని ముఖ్యమంత్రి అన్నారు.

మంత్రి శ్రీ కోట రామస్వామి కూడా సభలో ప్రసంగించారు.

ప్రధానితో స్వరణ్ సింగ్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (పి.టి ఐ)

విదేశాంగ వ్యవహారాల మంత్రి స్వరణ్ సింగ్ నేడు ప్రధాన మంత్రిని కలుసుకుని కామన్వెల్త్ సమావేశం విశేషాలను గురించి వివరించారు.

మధ్యప్రదేశ్‌లో సమైక్య పట్టణాలలో తిరిగి విద్యార్థుల అల్లర్లు

భోపాల్, సెప్టెంబర్ 19 పిటిఐ

మధ్యప్రదేశ్‌లోని పెక్కు పట్టణాలలో నేడు తిరిగి విద్యార్థుల అల్లర్లు చెలరేగాయి. ఇండోర్ విదిషా, గువాహటి పట్టణాలలో విద్యార్థుల ప్రదర్శనలు హింసాత్మక రూపం దాల్చాయి. గ్వాలియర్ ఉజ్జయిని పట్టణాలలో తిరిగి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినది.

ఇండోర్‌లో కర్ఫ్యూ ప్రకటించినప్పటికీ కూడా ఎత్తులను నిలవెయ్యడంవంటి చర్యలకు పాల్పడిన 21 మంది విద్యార్థులను అరెస్టుచేశారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన మరి 45 మందిని కూడా అరెస్టు చేశారు.

ఈ నెల 14 వ తేదీ నుండి అమలులో ఉన్న నిషేధాజ్ఞలను దిక్కరించి విద్యార్థులు నేటి ఉదయం ఊరేగింపు జరిగిన కారణంగా ఇండోర్ నగరంలో నేటి ఉదయం నుండి కర్ఫ్యూ విధించారు.

జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వుల ప్రకారం నేటి ఉదయం 11 గంటల 30 నిముషాలకు

(మిగతా 8వ పేజీలో)

మా పాఠకులకు

రూపాయి విలువ తగ్గించడం ఫలితంగా దిగుమతి చేసుకునే సరుకుల ధరలు పెరిగిపోయినందువల్ల ఉత్పత్తి విలువ 40శాతం పెరిగిపోయింది. ఈ భారాన్ని మా ఇంగ్లీషు దిన పత్రిక "ది దక్కన్ క్రానికల్" ప్రస్తుత ధర కొనసాగించడం దుస్తర మవుతున్నది.

అందుచేత 1966 అక్టోబరు 1 నుండి అనివార్యంగా పత్రిక ధరలో 2 పైసల స్వల్ప మార్పు పెంచడం చేయవలసి వచ్చింది. ఇకనుండి "దక్కన్ క్రానికల్" ధర మామూలు రోజులలో 12 పైసలు ఆదివారాల రోజులలో 15 పైసలు ఉండగలదు

ఈ సంవత్సరం ప్రారంభంలో ఇతర పత్రికలు ధరలు పెంచినప్పుడు మా పాఠక మహాశయుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని పత్రిక ధరను ఎంతమాత్రం హెచ్చించలేదని మనవి చేయడం అప్రస్తుతం కాదని భావిస్తున్నాం.

మా పాఠక మహాశయులు పూర్వం వలెనే మా పోషకులుగా ఉంటూ మాతో సహకరించగలరని విశ్వసిస్తున్నాము.

1966 అక్టోబరునుండి అమలులోనికిరాగల కొత్త చందా రేట్లు

	అధికారం పొందిన ఏజంట్ల ద్వారా	తిలాలకు పోస్టు ద్వారా	దేశంలో విమానం ద్వారా
సంవత్సర చందా	46-00	48-00	54-00
అర్ధ సంవత్సరచందా	23-00	25-00	29-00
మూడు నెలలకు	12-00	13-00	15-00
నెలకు	4-00	—	—

జనరల్ మేనేజర్

పంచాంగం

మంగళవారం, సెప్టెంబర్ 20

స్వస్తిశ్రీ శాలివాహన శకము ప్రభవనామ సంవత్సర భాద్రపద శుక్ల పక్షి ఉదయం గం 10-41 నిలవరకు తదుత్తర్వాత త్రయోదశి. వర్జ్యం మధ్యాహ్నం గం 4-22 నిల నుండి గం 5-8 నిల వరకు.

ఉదయము పరికొత్త ప్రయత్నములకు మాత్రమే శుభము కాదు. ప్రకారంగ సంబంధ వివాదములు గృహనిర్మాణ యందు మార్పులు వ్యక్తిగత వ్యాపారము ఒప్పందములు ఉద్యోగ ప్రయత్నములు శుభప్రదములనియ జాలవు.

మధ్యాహ్న సాయంకాలములు బహిరంగ సభలకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభములు కొనుగోలు చేయుటకు బంధుమిత్రుల నుండి సహాయపేక్షకూ శుభము.

వ్యాపారంగలవారు వెండి ప్రతి జరవ వార యథాశక్తి ముగ్గు నుండను బంగారము మూలిలు మూలికాంశములు స్టాకులు షేర్లుధర హెచ్చును.

ఆంధ్రభూమి

మంగళవారం 20, సెప్టెంబర్ 66

స్వాప్నిక జగత్తులోని చిలకలు

భారతదేశం (ఉరఫ్ ఇండియా)

ఒకానొక స్వాప్నిక జగత్తులో నివసిస్తున్నదని సింగపూర్ ప్రధాని యిటీవల ఒక చోట అన్నట్లు వార్త వెలువడింది. ఆ వార్తను మన దేశంలో సైతం కొన్ని పత్రికలు ప్రచురించాయి. ఈ సందర్భంలో "దేశం" అంటే మన కేంద్ర ప్రభుత్వమని అర్థం. సింగపూర్ ప్రధానికి మనదేశం పట్ల అమిత్రభావం లేకపోగా స్నేహ సౌహార్దాలు రెండూ ఉన్నాయి. నిన్న మొన్న ఢిల్లీ వచ్చి కేంద్రమంత్రులతో యిష్టాగోష్ఠి జరిపారు. మన పాలకుల రాజ్యతంత్ర పరిజ్ఞానాన్ని, విధానాలను అర్థం చేసుకున్నారు. డిప్లొమసీ మర్యాదలనుపాటించాలిగనుక యిక్కడ "స్వాప్నిక జగత్తు" అంశం గురించి ప్రస్తావించలేదు.

ఐతే-ఇండియా మేనాన్ని కోరే స్నేహితుడు కనుక ఏదో విధంగా తన అభిప్రాయాన్ని మన కేంద్ర ప్రభుత్వానికి తెలియ చేయాలనే సదుద్దేశంతో, వేరొకచోట ఆ విధంగా అన్నారు. చెప్పడం తన కర్తవ్యమని భావించారు. తగుమాత్రం నిష్పృహ మిళితమైన హితోక్తి తప్పనిసరి అందులో చులకన భావంగాని మనల్ని నొప్పించాలనే ఉద్దేశ్యం గాని, లేదు

ఆయన చెప్పినది అక్షరాలా నిజం. కేంద్ర పాలక వర్గపు పోకడలనుచిరకాలంగా మనం చూస్తూనే ఉన్నాము. స్వాప్నిక జగత్తు కాకపోతే కృతకమైనభావనా లోకంలో కేంద్ర పాలకవర్గం చిరకాలం నుండీ జీవిస్తున్నది. యథార్థాన్ని అంతస్పష్టంగా చెప్పిన సింగపూర్ ప్రధానికి మన మందరమూ ధన్యవాదాలర్పించాలి. కేంద్రంలోని మహనీయులు మాత్రం ఆయన వ్యాఖ్యను చాలా తేలికగా తీసుకున్నారు. లోకదృష్టిలో మనం ఎలా కనబడుతున్నామో తెలుసుకుని తద్వారా పునరాలోచించుకుని ప్రాజ్ఞత, ఆత్మశోధన, రెండూ లేనివారిని కదిలించడం అసాధ్యం సింగపూర్ అనగా ఎంత? స్వతంత్ర రాజ్యమైనప్పటికీ కలకత్తా నగరమంత కూడా ఉండదు. అక్కడి ప్రధానికి మనకంటె ఎక్కువ తెలుసునా? అందువల్ల ఢిల్లీ పాలకవర్గం ఏమి పట్టించుకోలేదు. సువిశాల భారత దేశం అంటె మాటలా!

ఏ స్థిర్యాన్ని బట్టి రాజ్యతంత్ర విజ్ఞత ఉండదు చైనా తర్వాత ఆసియాలో పెద్ద దేశం ఇండియా ఆసియాలో కమ్యూనిస్టేతర రాజ్యాలన్నింటికీ నాయకత్వం వహించి కర్ణధారిగా ఉండవలసింది. అంతటి సదవకాశాన్ని పోగొట్టుకుని నిస్సహాయంగా నిలిచేందుకే సింగపూర్ ప్రధానికి బాధ కలిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా, కేంద్ర పాలకవర్గం భౌగోళికమైన యథార్థాలను చూడలేక, ఆగ్నేయాసియాను దాదాపు తన అంతర్గతశక్తిని తెలుసుకోలేక యూరప్ నూ అమెరికా రష్యా అగ్రరాజ్యాలనూ ఆశ్రయించింది; సర్వదా ధ్యానించింది వాటి ప్రాపకం కోసం ఆరాటపడింది. చివరకు ఫలితమేమిటి?

అగ్రరాజ్యాలకు లోకువైనాము. వాళ్ల సహాయం లేనిదే దినంగడవని స్థితి తెచ్చిపెట్టుకున్నాము. ఆగ్నేయాసియా రాజ్యాలకు దూరమైనాము అన్ని అవకాశాలూ ఉండికూడాఆసియాలో అగ్రరాజ్యంగా బలమైన పాత్రను నిర్వహించలేక పోతున్నాము. యుగయుగాల భారతీయ సంస్కృతి ఆగ్నేయాసియా దేశాలలో యింకా మిగిలి ఉంది. ఐనాసరే అటువైపు కన్నెత్తి చూడకుండా, ఒక దశాబ్దంపాటు కమ్యూనిస్టు చైనాను బుజాన వేసుకుని సంబరపడ్డాము. చివరకు ఏమైంది? చైనా వెన్నుపోటు పొడిచేసరికి ఆగ్నేయాసియాలో మనలను సమర్థించే స్నేహరాజ్యం ఒకటైనా లేకపోయింది. ఎందుకుంటుంది? యించుమించు పొరుగునే ఉన్న బాయ్‌లాండ్ గురించి మనకేమీ తెలియదు! పైకి ఎన్ని కబుర్లు చెప్పినా, ఎన్ని సిద్ధాంతాలు వల్లించినా, మనం ఆసియా రాజ్యంవలె ప్రవర్తించలేదు. పాశ్చాత్య రాజ్యాల కక్ష్యలోనూ, రష్యా ఉపగ్రహంగానూ రాణించడానికి తహతహలాడాము. అంతగా తాపత్రయపడినా చివరకు సాధించినదేమిటి?

అమెరికన్ పాలకులు పాకిస్తాను దత్తత చేసుకున్నారు. పాకిస్తాన్ అభీష్టాలకు అనుగుణంగా మన మెడల్ని వంచాలని యత్నిస్తున్నారు. రష్యన్ పాలకులకు సైతం పాకిస్తాన్ పట్ల కొత్తగా గాఢప్రేమ పుట్టుకొచ్చింది. చైనా సరేసరి. ఇరుగుపొరుగు రాజ్యాలు మనల్ని అసమర్థులుగా పరిగణిస్తున్నాయి. ఆసియాలో కీలకమైన పాత్రను ఇండియా వహించగలదనే విశ్వాసం వాటికి ఏనాడో పోయింది. అరబ్బు రాజ్యాలు పాకిస్తాన్ పట్ల తమ పక్షపాతాన్ని బాహాటంగా ప్రదర్శిస్తున్నాయి

ఎప్పటికీ మన పైదేశిక విధానం కొన్ని నినాదాల రూపంలో గడ్డ గటుకుపోయే సరికి సింగపూర్ ప్రధానికి మన వసితనం, నినాదాల మంత్రశక్తి పట్ల మూఢ విశ్వాసం చూసి ఆశ్చర్యం కలిగి ఉండాలి. అందుకే కేంద్ర పాలకవర్గంస్వాప్నికజగత్తులో నివసిస్తున్నదని అన్నారు.

పండిత నెహ్రూ కొన్ని వేద మంత్రాలను ఉపదేశించి వాటినే పునశ్చరణ చేసుకుంటూ ఉండవలసిందని బోధించారు. సాత మంత్రాల సారంలో కొత్త మంత్రాలు వచ్చాయి. గురూపదేశాన్ని ఉచ్చరించడం తప్ప, కళ్ళు విప్పి కొత్తపరిస్థితులను చూడ వొల్లవి మన మంత్రి సత్తము లతో యిష్టాగోష్ఠి సింగపూర్ ప్రధానికి కనువిప్పు కలిగించి ఉండాలి.

ఆసియా మొత్తానికి పెద్ద ముప్పు కమ్యూనిస్టు చైనా సామ్రాజ్యవాదం వల్ల రానున్నది. చైనా సియంతలను అరికట్టాలంటే ఆసియా ఆగ్నేయాసియా రాజ్యాలు సంఘటితమై చైనా దుష్ట పన్నాగాలను ప్రతిఘటించాలి లేదా అమెరికా, తదితర పాశ్చాత్య రాజ్యాల సహాయాన్ని తీసుకోవాలి. అమెరికన్ శౌర్యం వల్ల చెప్పలేనన్ని అనర్థాలున్నాయి నిన్నటివరకూ పాశ్చాత్య సామ్రాజ్యవాదపు బాధలను అనుభవించిన ఆసియా రాజ్యాలు యికనైనా శ్వేత జాతుల వారి యినుప పిడికిలి నుండి విముక్తులు కావాలి. లేకపోతే అర్థరహితంగా, రక్షణ పరంగా అమెరికాకు బానిసలు కాకతప్పదు. నేడు అదే జరుగుతున్నది.

ఆసియా రాజ్యాలు స్వయం శక్తిపై ఆధారపడి చైనా సామ్రాజ్య విస్తరణమా, అమెరికా ప్రాబల్యాన్నీ రెండింటినీ అరికట్ట గల్గాలి లేకపోతే — మూడవ ప్రపంచ యుద్ధానికి ఆసియా ఆగ్నేయాసియాలు రణరంగాలుగా తయారవుతాయి ఆ పరిస్థితి రానివ్వకూడదు.

కీలకపాత్ర వహించి మొత్తం ఆసియాను కూడగటవలసిన ఇండియా ఏమి చేస్తున్నది? దూరదృష్టి లేక సరయైన రాజ్యతంత్ర దక్షత లేక, అర్థకంగా, రాజకీయంగా రానురాను అయోమయంలో పడుతున్నది కేంద్ర నాయకులకు కనీసం యీ అవగాహనైనా ఉన్నదా? లేదు; నెహ్రూ మంత్రాలను జపిస్తూ కూర్చోనడం తప్ప అంతర్జాతీయ రాజకీయ పరిణామాలను అర్థంచేసుకోలేక పోతున్నారు. ఆలోచనాశక్తి లేని చిలకలను చూసి సింగపూర్ ప్రధాని విసుగుచెందడంలో ఆశ్చర్య మేముంది?

హక్కుగా క్యాజుయల్ లీవ్ కోరరాదు

మైసూర్ ఎన్. జి. ఓ. ల నెలవు నిబంధన వివరణ

బెంగుళూరు, సెప్టెంబర్, 19 (ఏటిఐ. యుఎన్ఐ)

ప్రభుత్వ సిబ్బంది క్యాజుయల్ లీవ్‌లను క్రమబద్ధంగా వినియోగించుకునేలా ఇప్పటినుండి అమలు పరస్తూ మైసూర్ ప్రభుత్వం ఒక ఉత్తర్వును జారీ చేసింది.

ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా క్యాజుయల్ లీవ్ తీసుకోవడం తన హక్కుగా కోరకూడదని వివరణనిస్తూ నిబంధన స్పష్టీకరిస్తున్నట్టు, ఈ సందర్భంలో జారీ చేసిన పత్రికా ప్రకటనలో చెప్పారు.

క్యాజుయల్ లీవ్ మంజూరుచేసే అధికారం గల ఏ అధికారియైనను అట్టి నెలవును మంజూరు చేయడానికి నిరాకరించవచ్చును లేక అట్టి నెలవును ఉద్యోగపు అవసరాలనుబట్టి రద్దుచేయవచ్చును.

అనారోగ్య కారణంవల్ల గాక మరి ఏ ఇతర కారణాలవల్ల క్యాజుయల్ లీవ్ కావలసినప్పటికీ అర్హతగల అధికారి వల్ల అట్టి నెలవు మంజూరిని పొందకుండా ఏ ప్రభుత్వ ఉద్యోగియైనను పనికి గైర్‌హాజర్ కాకూడదు. అనారోగ్య కారణంవల్ల నెలవు కావలసినపుడు రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్ సర్టిఫికేట్ పంపిన తరువాత నెలవు మంజూరౌతుంది

క్యాజుయల్ లీవ్ మంజూరైన ప్రభుత్వోద్యోగులు మాత్రమే తమ పనిలో ఉన్నట్టు పరిగణించబడతారని వారి జీతం తగ్గింపు చేయడం పుండదని ఈ ప్రకటనలో చెప్పారు

ఎన్. జి. ఓ. ల కార్యాచరణ సమితి ఆదేశం

ఎన్. జి. ఓ. ల సమ్మెను నిషేధిస్తూ మొన్న రాత్రి మైసూర్ గవర్నరు జారీ చేసిన ఆర్డినెన్సు వల్ల ప్రభుత్వ సిబ్బంది కలత చెందకూడదని సంయుక్త కార్యాచరణ సమితి ఆదేశించి దీపోత్సవాన్ని కొనసాగించాలనే దృఢ నిర్ణయాన్ని అతరాల పాటించాలని పత్రికా ప్రకటన విజ్ఞప్తి చేశారు.

భారత పాక్ సేనానుల మధ్య సరాసరి టెలిఫోన్ సౌకర్యం

సరిహద్దులలో ఉద్రిక్తత తగ్గించడానికి చర్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (పిటిఐ)

భారత-పాకిస్తాన్ సరిహద్దు పొడవునా నెలకొని ఉద్రిక్తత తగ్గించడానికి ఉభయ దేశాల ప్రధాన సేనానుల మధ్య సరాసరి టెలిఫోన్ సౌకర్యం ఏర్పాటు చేస్తారని నిన్న ఇక్కడి తెలియవచ్చినది.

జనరల్ కుమార్ మంగళం, జనరల్ యహ్యాఖాన్‌ల మధ్య ఢిల్లీలో ఇటీవల జరిగిన సమావేశంలో సరాసరి టెలిఫోన్ సౌకర్యం ఏర్పాటును గూర్చి అంగీకరించ కుదిరినదని తెలుస్తున్నది.

కాశ్మీర్ ఆక్రమణ అనంతరం జనరల్ మూసా, జనరల్ చౌధరి మధ్య జరిగిన చర్చలలో కూడా సరాసరి టెలిఫోన్ సౌకర్యం ఏర్పాటుచేయాలని అంగీకరించారు. అక్కడ కాశ్మీర్ ఆక్రమణ అప్పటికి పాకిస్తాన్‌లోని రాజకీయ పరిస్థితులవల్ల యీ నిర్ణయాన్ని అమలుపరచలేకపోయారు.

ఉభయ దేశాలు తమ సేనలను శాంతియుత సమయాలలో ఉంచే సైనిక కేంద్రాలలోనే ఉంచాలని, విద్యాపులు కిడంగాలై జరిపే సైనిక సరిహద్దులను గూర్చి ఉభయ దేశాలు ముందుగానే పరస్పరం తెలియచేసుకోవాలని కూడా జనరల్ కుమారమంగళం జనరల్ యహ్యాఖాన్ ఒప్పందంలో పేర్కొన్నారు.

సరిహద్దు పొడవునా శాంతియుత పరిస్థితులు కొనసాగేటట్టు చూడటానికి, అవసరమైన పక్షంలో ముందస్తు సైనికాధికారులు సమావేశమై చర్చలు జరపాలని యీ చర్చలలో ఒప్పందం కుదరనే అవకాశాలున్నవి ఉభయ దేశాల సేనానులు సరాసరి టెలిఫోన్ ద్వారా మాటాడుకోవాలని అంగీకరించారు

రెండవ ప్రపంచ యుద్ధానికి సమయంలో ఉభయ సేనానులు జనరల్ కుమార మంగళం జనరల్ యహ్యాఖాన్ మధ్య ప్రాచ్యంలో యుద్ధభూమిగా ఉండటవల్ల వారి మధ్య గల స్నేహం దృష్ట్యా యీ ప్రతిపాదనను సమర్థవంతంగా అమలుపరచవచ్చునని అభిజ్ఞులు అంటున్నారు.

సత్యాగ్రహం జరిపిన స్వర్ణకారులకు సన్మానం

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, సెప్టెంబర్ 19

గత మూడు నెలలో డిల్లీ ప్లాట్ మేటు భవనం ముందు జరిగిన కంట్రోలును రద్దుచేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ విజయవంతంగా సత్యాగ్రహం జరిపి జయగీతి పలికిన శ్రీయుతులు యం. రామయ్యవర్య కళ్యాణదాస్ భార్గవ విశ్వాభ్యుదయ సంఘం అధ్యక్షులని విన్న ఉదయం ఇవి కాళ్ళాల కృష్ణస్వామి వీధిలో సన్మాన సభ జరిగింది

ఈ సభకు శ్రీ కె. రంగయ్యశెట్టారి అధ్యక్షత వహించారు. ప్రారంభంలో శ్రీ సి. యం. రామచంద్రయ్య సభికులకు స్వాగతం చెప్పారు

ఈ సందర్భంలో ప్రసంగించిన ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సమాజ్ కార్యదర్శులు శ్రీ యస్. వీరయ్యశెట్టారి ప్రభుత్వం బంగారు కంట్రోలును రద్దుచేస్తానని చేసిన ప్రకటనను పై విధంగా అమలు పరుస్తుందో స్వర్ణకారుల జీవనాధారం ఏలా గడుపుకోవాలనే విషయం ఆలోచించుకుంటుందో ఆ చర్చలలో ఒప్పందం కుదరనే అవకాశాలున్నవి ఉభయ దేశాల సేనానులు సరాసరి టెలిఫోన్ ద్వారా మాటాడుకోవాలని అంగీకరించారు

రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో ఉభయ సేనానులు జనరల్

అక్టోబర్‌లో కొండా వెంకటప్పయ్య శతజయంత్యుత్సవాలు

స్మారక చిహ్నం ఏర్పాటుకు విరాళాలకై విజ్ఞప్తి

గుంటూరు, సెప్టెంబర్ 19

దేశభక్త శ్రీకొండా వెంకటప్పయ్య పంతులు శత జయంత్యుత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా జరిపించవలసిన శ్రీ జి. వి. పున్నయ్య శాస్త్రి అధ్యక్షతన గుంటూరులో ఒక సంఘం ఏర్పడినది.

శ్రీ వెంకటప్పయ్య పంతులుగారి శత జయంతి ఉత్సవాలను రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోను భారీ ఎత్తున జరుపవలసినదిగాను గుంటూరులో శ్రీయుతులు గారి సార్థక శిల్పాన్ని ఏర్పాటుకు ఉదారంగా విరాళాలివ్వవలసినదిగాను విజ్ఞప్తి చేస్తూ శ్రీ పున్నయ్య శాస్త్రి ఒక ప్రకటన చేశారు.

"స్వర్గీయ కొండా వెంకటప్పయ్య పంతులుగారు మన దేశమునకు కావించిన మహత్తర సేవకు ఆంధ్రులు తమ భక్తి గౌరవములు ప్రకటించుకొనుట యెంతయో అవశ్యకము. అస్పృశ్యత్వ నివారణ భావముతోడ సేవా పంతులుగారి శతజయంతి ఉత్సవములు ఈ సంవత్సరము అక్టోబరు నెలలో ప్రారంభము కానున్నవి. ఈ సందర్భమున ముఖ్యముగా రాష్ట్ర రాజధాని హైదరాబాదునందును, దేశభక్తుని అవస్థలమైన గుంటూరునందును మరియొక్కటి అవస్థలమైన గుంటూరునందును పంతులుగారి జన్మస్థలమైన గుంటూరునందు భారీ శాంతి నిగ్రహము ఆవిష్కరించుటకు, ఆంధ్ర ఆంగ్ల అభివందన గ్రంథములను ఆవిష్కరించుటకు ఏర్పాటు జరుగుచున్నవి కొండా వెంకటప్పయ్య పంతులుగారి విగ్రహాన్ని చక్కటి రోడ్డు పైన పునర్నిర్మాణము చేయుటకు గుంటూరు పురపాలక సంఘము తీర్మానించుటతో కృషి జరుగుచున్నది. ఈ కార్యక్రమములు వైభవోపేతముగా జయప్రదముగా కొనసాగించుటకు ఆంధ్రులందరు చేయూతనీయగలరని విరివిగా విరాళములిచ్చి, కార్యక్రమములను జయప్రదము చేయాలని విరాళములను అర్థయిస్తుడు, గుంటూరు పట్టణాంధ్ర సేవా సంఘం, అరండల్ పేట గుంటూరు-2 చిరునామాకు పంపించాలని శ్రీ పున్నయ్య విజ్ఞప్తి చేశారు

"దేశ కళ్యాణము దృష్టి నిడుకొని పదవి వ్యామోహములు పాంతపోతత్వము తోలవలిపోవు వారిని నిమర్శించుచూ నిర్భయముగా తమ అభిప్రాయములు తెల్పుచూ, దీక్ష పూర్వకమైన జీవితమును గడిపిన పంతులుగారు అస్పృశ్యత్వ భారతమున అర్పించి స్వతంత్ర భారతమున పరమ పదించిన ధన్య జీవి. అట్టి మహనీయుని శతజయంత్యుత్సవములు యావద్భారతమున విశేషించి ఆంధ్ర ప్రదేశమున ప్రతి పట్టణములోను, ప్రతి గ్రామములోను జరపాలని" శ్రీ పున్నయ్య విజ్ఞప్తి చేశారు.

శాంతిదళ కార్యకర్తల సాంఘికాభివృద్ధి కృషికి జాన్సన్ ప్రశంస

వాషింగ్టన్, సెప్టెంబర్ 19

ప్రెసిడెంట్ జాన్సన్ మంగళవారం నాడు 1966-67 శాంతిదళాల కార్యకర్తల పై ఆయిదు సంవత్సరాలలో "మానవులు తమ జీవన పరిస్థితులను స్వయం కృషి ద్వారా మెరుగుపరచుకోగలరు" అన్న సత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజలు గుర్తుపెట్టు చేయగల్గారు. అని చెప్పారు.

ప్రజలకు చెప్పటానికి శక్తిగల పూర్వపు తున్న 97 మంది శాంతిదళ కార్యకర్తలతో మంగళవారం శ్రీ జాన్సన్ ఈ విలువైన సందేశం చేశారు.

వారితో ప్రెసిడెంటు అన్నారు 'మన తరంలో సాగుతున్న ఒక మహా పోరాటంలో పాల్గొంటూనికి మీరు తీర్మానించుకున్నారు ప్రపంచంలో కోటాదిలమ పీడిస్తున్న అజ్ఞానాన్ని దారిద్ర్యాలు. చెదరిపోవాలన్నా నిర్మూలించే పోరాటం అది"

వచ్చే సంవత్సరం జూన్ 30తో అత మధ్యే ఆర్థిక సంవత్సరానికి 16 000 మంది కార్యకర్తలకు శిక్షణ గరపటానికి గాను ఈ శాసనం 11 కోట్ల డాలరు నిధి సమకూర్చుతుంది. ఇంతకు ముందు సంవత్సరంలో 14 000 మంది కార్యకర్తలు శిక్షణ పొందారు.)

ఈ చట్టం పరంగా పాఠశాలలమధ్య పరస్పర వినాశకరం చెందుతోంది కార్యక్రమ విస్తరణ జరుగుతుంది శాంతిదళాలద్వారా అమెరికన్ పాఠశాలలు ఇతర దేశాలలోని పాఠశాలలకు తోడ్పడతాయి. శాంతిదళాల వినిమయ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా అమలు జరపటానికూడా ఈ చట్టంలో అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమం కింద ఇతర దేశాల శాంతిదళ కార్యకర్తలు అమెరికా సందర్శిస్తారు.

నెహ్రూ రాజకీయ జీవితంపై అంతర్జాతీయ సదస్సు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (పి. టి. ఐ)

రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్, ఆదునిక ప్రపంచంలో నెహ్రూ స్థానం గురించి ఇక్కడ సెప్టెంబర్ 26వ తేదీనుండి నాలుగు రోజులపాటు జరిగే అంతర్జాతీయ సదస్సుకు ప్రారంభోత్సవం జరుపుతారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ సెప్టెంబర్ 28వ తేదీన ముగింపు సదస్సులో ఉపన్యసిస్తారు. భారత ప్రధాన మంత్రి యు సెప్టెంబర్ 30వ తేదీన అధ్యక్షత వహించనున్నారు. ఈ సదస్సులో ప్రపంచ దేశాలకు చెందిన 20 మంది ప్రముఖవ్యక్తులు పాల్గొంటారు.

భారత దేశం నుండి అంతర్జాతీయ సదస్సులో పాల్గొనే ప్రముఖులు శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ యం. సి. చాగ్లా, శ్రీ అశోక్ మెహతా, జోయి అల్బర్ట్ విలియమ్ జాతీయ ప్రతినిధి, శ్రీ పి. కె. థార్, శ్రీ మోరెస్, శ్రీ మెహతాలు

హిందీ మహావిద్యాలయ విద్యార్థి సంఘం

హైదరాబాద్, సెప్టెంబర్ 19

హిందీ మహావిద్యాలయ విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగినవి శ్రీమతి టి. ఎమ్. యశోధాసి పిన్నిపాలు) అధ్యక్షులుగను, శ్రీ జ్ఞానోపోరావు ఉపాధ్యక్షులుగను శ్రీ యం. శ్యాంసుందరరావు కార్యదర్శిగానూ శ్రీ జాన్ పేశ్వర్ పరేందర్ సహాయ కార్యదర్శి, శ్రీ పి. శివశంకరరావుగారు కోశాధికారిగానూ, శ్రీ రామమూర్తి క్రీడా కార్యదర్శిగను శ్రీ మహేశ్వర్ కుమార్ మాలతశాలె సభ్యులుగను ఎన్నికైనారు.

"కాంగ్రెస్ హిందీ" గత 16 న విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేశారు.

టెలిఫోన్ సౌకర్యాల విస్తరణ కృషి

డిస్ట్రిక్ట్ మేనేజరు శ్రీ కె. ఎల్. రెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19

ప్రత్యేకంగా పని ఒత్తిడి ఎక్కువగా వుండేవేళల్లో, టెలిఫోన్ లనుపరిమితంగా మాత్రమే ఉపయోగించాలని హైదరాబాద్ జిల్లా టెలిఫోనుల మేనేజరు శ్రీ కె. ఎల్. రెడ్డి టెలిఫోన్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

పరిమితమైన వనరులను సక్రమంగా ఉపయోగించుకోవాలంటే అవసరమైనపుడు మాత్రమే ట్రంక్ కాల్స్ చేయడం, అలాగే నగరంలోని టెలిఫోన్‌లను ఉపయోగించడం ముఖ్యమని ఆయన వివరించారు.

ఆంధ్రవాణిజ్య మండలిలో శ్రీ రెడ్డి ఉపన్యసిస్తూ ఏ ప్రాంతపరిధిపై టెలిఫోన్‌లను ఏర్పాటు చేసారో పేర్కొన్నారు.

ప్రస్తుత ప్రణాళికా కాలంలో 20,000 లైన్లు నెలకొల్పాలని నిర్ణయించినట్టు శ్రీ రెడ్డి చెప్పారు.

టెలిఫోన్ కావాలని పంపిన వచ్చిన దరఖాస్తుల పెండింగు లిస్టును గురించి శ్రీ రెడ్డి ప్రస్తావిస్తూ ప్రస్తుతం ఈ జిల్లాలో 2800 దరఖాస్తులు ఉన్నాయని వీటిలో గౌలిగూడ ఎక్స్ఛేంజి ప్రాంతం నుండి 2100 దరఖాస్తులున్నాయని టెలిఫోను వినియోగ దారుల అవసరాల నిమిత్తం 800 లైన్లు ఏర్పాటు చేయడానికి ప్రత్యేక చర్యలు గైకొన్నట్టు ఆయన చెప్పారు.

టెలిఫోన్ బిల్లులను రకప్పుడు పోస్టు ద్వారా పంపాలనే అభ్యర్థనను గురించి ప్రస్తావించి ఈ చర్య వ్యయభరితమైందని ఆయన టెలిఫోను తూరిపే పెట్టించవు అఖిల భారత విధానానికి సంబంధించిన విషయమని ఆయన చెప్పారు.

ప్రస్తుత ప్రణాళికాకాలానికి హైదరాబాద్‌లో ట్రంక్ డయలింగ్ సౌకర్యం ఏర్పాటు చేయబడుతుందని శ్రీ రెడ్డి సూచించారు.

ప్రారంభంలో కానన్ పబ్లిక్ యు ఆంధ్ర వాణిజ్య మండలి నిజాంధరాబాద్ స్థానిక సంఘం సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వారిశ్వర్ ప్రసాద్ ప్రధాన అతిథికి స్వాగతం చెప్పుతూ, టెలిఫోన్ రేటు పూర్వ స్థాయికి మార్చి వినియోగ దారులపై భారం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.

లేజిస్లేటివ్ కౌన్సిల్ డిప్యూటి చైర్మన్ శ్రీ ఎం. ఆనందం వందన సమర్పణ చేశారు.

శిశు వైద్యంలో పునశ్చరణ తరగతులు

హైదరాబాద్, సెప్టెంబర్ 19

శిశువైద్యంలో ప్రత్యేక పునశ్చరణ తరగతులు నడుపడానికి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వారు నిశ్చయించారు. ఈ తరగతులు అక్టోబరు 1 2 తేదీలలో నిలోఫర్ ఆస్పత్రి ఆడిటోరియంలో జరుగుతాయి. రాష్ట్రంలోని 200 మంది డాక్టరు పోలరువుమన్న తరగతులలో పాల్గొనడానికి దేశంలోని ప్రముఖ శిశు వైద్యులు ఇక్కడికి వస్తున్నారు.

ప్రజావాణి

శ్రీశైలం ప్రాజెక్టు భవిష్యత్తు

ఆర్యా!

పండిత నెహ్రూ శ్రీశైలం ప్రాజెక్టుకు శంకుస్థాపనగావిస్తూ ప్రాజెక్టులు నేటి ఆలయాలు" గా అభివర్ణించారు. ఆంధ్రులకు యీ ప్రాజెక్టు ఆకాంక్షలన్నిటి మొత్తం తీర్చి వ్యవసాయ ప్రణాళికాకాలములో రూపురేఖలు దిద్దుకొని కృషియ ప్రణాళికాకాలములో ప్రారంభించబడిన శ్రీశైలం ప్రాజెక్టు నేటికీ కావలసిన డాములు పూర్తిగా నీళ్లలో పున్నందున ఈ ప్రాజెక్టు పూర్వాపరాల పరిశీలన నేడు అవసరమైనది.

నానాటికీ ఆర్థిక కార్యక్రమాల వల్ల అదే ఫలితాలు పొందగలిగినప్పుడే ప్రజలు పాటిస్తారే నిస్తారు పారాణ ఫలితమంటే కేవలం అభివర్ణిస్తారు ఆ ఫలితమే గడువులో పొందినచిడ నప్పుడు శంకిస్తారు

శంకించవలసిన పరిస్థితులు యేర్పడటానికి ప్రధానమైనదిగా, ఈ ప్రాజెక్టు స్థలం యెన్నికను శాంతింపచేయడమును ఈ యెన్నిక చేయబడిన స్థలమునందు నిర్మించిన కావేరి డాముల వలన ఆశించే ఫలితము నదీ ప్రవాహమును ప్రక్కకు మళ్ళించడమేకదా! నదిని వెడల్పు లేదనే కారణాన్ని పరిగణలోకి తీసుకొన్నప్పటికీ నీటిని ఖాళీ చేయడంలో "డీవాటరింగ్" విషయంలో నిమిషానికి 7 లక్షల గ్యాలనులు నింపింగ్ చేయవలసి వుంటుందనేది పాఠకులు అంచనా. ఇక ఆవరణలో ఎగువ ప్రవాహంపై కావేరి డామునకు యెగువన ఎన్ని కారీ కారీ పిట్టలు ప్రయోగించినప్పటికీ అనుకున్న ఫలితాన్ని సాధించ లేకపోవడం వలన ఈ "డీ వాటరింగ్"లోనే ప్రధానమైన సాంకేతిక లోపం ఇమిడి వున్నట్లుగా భావించవలసి వస్తోంది.

ఒక ఆవరణంగా నిర్మించబడిన యీ కాంక్రీట్ కావేరి డాం పూర్తి అయిన 24 గంటలలో వరదవచ్చి మన్నును మరింత కష్టంచేసింది ఈ ఎగువ ప్రవాహంపై కావేరి డామునకు నదికి సమాంతరంగా వరదల కాలములో ఏమేరకు తట్టుకొనివుండగలదో అనుమానించవలసివస్తుంది యేలనంటే గతంలో శాస్త్రీయంగా శాశ్వతమైనదిగా నిర్మించబడినటు చెప్పబడిన కోటి రూపాయల విలువగల కరెంట్ ప్రాజెక్టుకొట్టుకపోయింది

వరద నీటిని అరికట్టేందుకు త్రవ్వబడిన పారంగమునకు కరోయ కారిగా మళ్ళింపు కాలువను పునర్నిర్మించకుండా కావేరి డాములకు నష్టాయకారిగా ఈ కాలువను పునర్నిర్మించుకొనటానికి వీలుగా నదీగర్భపు లెవల్‌కు త్రవ్వి వుండివుంటే కావేరి డాముల ప్రయోజనమేమిటో విదితమై వుండేది.

ఇక భువనగిరిలో తొలగించబడిన పాంగము వరదనీటిని అరికట్టేందుకు అవతరించబడినదని మన ఇంజనీర్ల అంచనా. కాబట్టి యిప్పటికీ విశ్వసించవచ్చును. కాని రాబోవు 800 అడుగుల పెడల్పుతో ఆయా ఋతువులను బట్టి వచ్చెడి వరద వేనవిప్రవాహం పెరిగి అడుగులు, మొదలుకొని 40, 50, అడుగులవరకు పెరుగుతూ వుంటుంది ఇంతటి వరదను కేవలం పారంగమార్గంగుండామళ్ళింపు కాలువద్వారా తరలించే కార్యక్రమాలు సామాన్యులకు అర్థంకానివి.

మనకోటి సామాన్యులకు ఈ విషయాలన్నీ స్ఫురిస్తాయి. కాని కాలకీయ కాయకుల కలలు వాస్తవ రూపంలో తీర్చి దిద్దవలసిన ఇంజనీర్లకు ఈ విషయాలు స్ఫురించవా?

ఇదిగాక కేంద్ర, రాష్ట్ర మంత్రులు చేసే ప్రకటనల దృష్ట్యా శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా విస్మరించవలసి నట్టున్నది.

ప్రొద్దుటూరు, ఆర్. రంగరాజు

* * * * * *

